నేటి దినపత్రిక
సూర్య
మంగళవారం 19
డిసెంబర్ 2023
పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

# వై.ఎస్.ఆర్ ఆరోగ్య శ్రీ కింద
# 25 లక్షల వరకు ఉచిత వైద్యం..

- నేటి నుండి అవగాహనా కార్యక్రమాలు, కొత్త కార్డుల పంపిణీ..
- పేదల ఆరోగ్యానికి మరింత భరోసా .
- మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి

**నెల్లూరు కలెక్టరేట్ ( మేజర్ న్యూస్) : పేదవానికి ఆరోగ్య భద్రత కల్పించే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి, ఆరోగ్య శ్రీ ఉచిత సేవలను 5 లక్షల నుండి 25 లక్షలకు పెంచడంతో పాటు నూతన ఆరోగ్య శ్రీ స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. డా.వైఎస్సార్ ఆరోగ్యశ్రీ క్రింద ఉచిత వైద్య సేవల వ్యయ పరిమితి రూ.25 లక్షలకు పెంపు, స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీతో పాటు లబ్దిదారులకు దిక్సూచిలా పనిచేసే ఆరోగ్య శ్రీ యాప్ ను ప్రతి ఒక్కరి సెల్‌ఫోన్‌లో డౌన్‌లోడ్ చేయించే కార్యక్రమం, ఉచితంగా వైద్యం ఎలా చేయించుకోవాలి, ఎక్కడకు వెళ్లాలి, ఆరోగ్యశ్రీ సేవలు ఎలా పొందాలి, ఎవరిని అడగాలి అనే ఇలాంటి సందేహాలన్నింటికి వివరంగా ప్రతి ఇంటిలోనూ వివరించే కార్యక్రమానికి నాంది పలుకుతూ సోమవారం తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి వైయస్. జగన్‌మోహన్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు.**





ఈ వీడియో కాన్ఫరెన్స్ కు నెల్లూరు కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణం నుండి రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, నగర మేయర్ పోట్లూరి స్రవంతి, శాసన మండలి సభ్యులు బల్లి కళ్యాణ్ చక్రవర్తి, పర్వతరెడ్డి చంద్రశేఖర రెడ్డి, జిల్లా కలెక్టర్ యం. హరి నారాయణన్, జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా పెంచలయ్య, జిల్లా ఆరోగ్య శ్రీ కో ఆర్డినేటర్ డా. చంద్రశేఖర్ రావు, డిసిహెచ్ఎస్ రమేష్ నాథ్, డిఆర్డిఎ పిడి సాంబశివా రెడ్డి, ఆరోగ్య శ్రీ లబ్దిదారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్య శ్రీ కార్డుదారులకు స్మార్ట్ ఆరోగ్య శ్రీ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, పేదల ఆరోగ్యానికి మరింత భరోసా ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య శ్రీ సేవలను విస్తృతం చేయడం జరిగిందని, అందులో భాగంగా ఇప్పటివరకు కుటుంబానికి 5 లక్షలుగా వున్న ఆరోగ్య శ్రీ ఉచిత వైద్య సేవలను 25 లక్షలకు పెంచడం, అలాగే నూతన ఆరోగ్య శ్రీ స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ఈ రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు వేయి రూపాయల దాటిన ప్రతి వైద్యాన్ని వైద్య ఆరోగ్య శ్రీ సేవల పరిధిలో చేర్చడం జరిగిందన్నారు. సంవత్సరానికి 5 లక్షల రూపాయల వరకు ఆదాయం వున్న ప్రతి కుటుంబానికి ఈ పథకాన్ని వర్తింప చేయడం జరుగుచున్నదన్నారు. జిల్లాకు సంబంధించి 7, 57,754 మందికి ఆరోగ్య శ్రీ కార్డులు జారీచేయబడినట్లు మంత్రి తెలిపారు. సంవత్సరానికి 5 లక్షల రూపాయల వరకు ఆదాయం వున్న ప్రతి కుటుంబానికి ఈ పథకాన్ని వర్తింపచేయడంతో సుమారు 90 శాతం కుటుంబాలు ఈ పథకం పరిధిలోకి వచ్చినట్లు మంత్రి తెలిపారు. గతంలో మాదిరిగా కాకుండా తరువాత 3257 వ్యాధులను ఆరోగ్య శ్రీ పరిధిలోకి తేవడం జరిగిందన్నారు. జిల్లాకు సంబంధించి

మిగతా 2లో

## వినియోగదారుల సమస్యలను పరిష్కరించడమే విద్యుత్ అదాలత్ లక్ష్యం

### .. సి.జి.ఆర్.ఎఫ్ చైర్ పర్సన్ సభ్యులు



**నెల్లూరు కలెక్టరేట్ ,(మేజర్ న్యూస్ )**నెల్లూరు నగరంలోని విద్యుత్ భవన్ లో వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక సి.జి.ఆర్.ఎఫ్ చైర్ పర్సన్ వి. శ్రీనివాస ఆంజనేయ మూర్తి తిరుపతి వారి ఆధ్వర్యంలో విద్యుత్ అదాలత్ ను నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ ఈ అదాలత్ లో 4 ఫిర్యాదులు తమ దృష్టికి రావడం జరిగిందని ఇందులో 3 ఫిర్యాదులు అప్పటికప్పుడే పరిష్కరించామని మిగిలిన 1 ఫిర్యాదును సంబంధిత అధికారుల ద్వారా ఇచ్చిన షెడ్యూల్ తేదీ ప్రకారం పరిష్కరించమని ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. వినియోగదారులకు విద్యుత్ పంపిణీ వ్యవస్థలో

మిగతా 2లో

## సోమిరెడ్డి సత్యాగ్రహ దీక్ష వద్ద ఉద్రిక్తత

### - హిజ్రాలతో అల్లరి.. రంగంలోకి దిగిన పోలీసులు
### - తీవ్రంగా ప్రతిఘటించిన టి.డి.పి శ్రేణులు





**నెల్లూరు,మేజర్‌న్యూస్:** నెల్లూరు జిల్లా సర్వేపల్లి నియోజక వర్గంలో పొదలకూరు మండలం తాటిపర్తి పంచాయతీ వరదాపురం రస్తుం, భారత్ మైన్ లలో వ్యవసాయమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి సహకారం తో వైసీపీ నాయకులు గడిచిన 23 రోజులుగా అక్రమంగా, హైకోర్టు ఉత్తర్వులను సైతం లెక్కచేయకుండా వందల కోట్ల విలువైన క్వాడ్జి తవ్వి యదేచ్ఛగా తరలిస్తున్నారు.( అక్రమ తవ్వకాలను నిరసిస్తూ సత్యాగ్రహ దీక్ష చేపట్టిన మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి మూడురోజులుగా దీక్ష చేస్తున్నప్పటికి అధికార యంత్రాంగం పట్టించుకోక పోవడం శోచనీయం. దీక్షను ఎలాగైనా భగ్నం చేసి అక్కడ వాహనాలను తీసుకెళ్లేందుకు వైసీపీ నాయకులు సుమారు 200 మంది హిజ్రాలు, వంద మంది

మిగతా 2లో

# వై.ఎస్.ఆర్ ఆరోగ్య శ్రీ కింద 25 లక్షల వరకు ఉచిత వైద్యం..

120 నెట్ వర్క్ ఆసుపత్రుల ద్వారా ఉచిత ఆరోగ్య శ్రీ వైద్య సేవలను అందించడం జరుగుచున్నదన్నారు. వీటితో పాటు 108, 104 వైద్య సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. జిల్లాలోని 769 సచివాలయాల పరిధిలో రేపటి నుండి స్మార్ట్ ఆరోగ్య శ్రీ కార్డుల పంపిణీ తో పాటు ఉచిత ఆరోగ్య శ్రీ సేవలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు ప్రారంభిండం జరుగుతుందని మంత్రి వివరించారు. దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు ఆరోగ్య శ్రీ, 108 సర్వీసెస్ సేవలను ప్రారంభించారన్నారు. గతంలో కేవలం తెల్ల రేషన్ కార్డుదారులకు మాత్రమే ఆరోగ్య శ్రీ పథకం వర్తించేదని, ఈ ప్రభుత్వం సంవత్సరానికి 5 లక్షల రూపాయల వరకు ఆదాయం వున్న ప్రతి కుటుంబానికి ఈ పథకాన్ని వర్తింప చేయడం జరుగుచున్నదని మంత్రి తెలిపారు. గతంలో 1059 వ్యాధులకు ఆరోగ్య శ్రీ పథకంలో వైద్య సేవలు అందేవని, రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య శ్రీ సేవలను విస్తృతం చేస్తూ నేడు 3257 వ్యాధులను ఆరోగ్య శ్రీ పరిధిలోకి తేవడం జరిగిందన్నారు. గతంలో 748 నెట్ వర్క్ ఆసుపత్రులు వుంటే, నేడు 2309 నెట్ వర్క్ ఆసుపత్రుల ద్వారా ఆరోగ్య శ్రీ సేవలు ప్రజలకు అందుతున్నట్లు మంత్రి తెలిపారు. అలాగే గతంలో ఇతర రాష్ట్రాల్లో 72 నెట్ వర్క్ ఆసుపత్రులలో వైద్య సేవలు కలిగి వుంటే, నేడు 716 నెట్ వర్క్ ఆసుపత్రుల్లో ఆరోగ్య సేవలు అందుతున్నాయని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం 5 సంవత్సరాల కాలంలో 5171 కోట్లు ఖర్చు చేయగా, ఈ ప్రభుత్వం 55 నెలల కాలంలో ఇప్పటివరకు 11, 860 కోట్లు ఖర్చు చేసిందని మంత్రి తెలిపారు. గతంలో 108 సర్వీసెస్ 336 వుండగా, నేడు 768 కు పెంచడం జరిగిందని, ఈ సర్వీసెస్ కు గాను గతంలో 75 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేయగా, ఈ ప్రభుత్వంలో 188.56 కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు మంత్రి తెలిపారు. అలాగే 104 సర్వీసెస్ సేవలు గతంలో 292 వుండగా నేడు 936 కు పెంచడం జరిగిందని మంత్రి వివరించారు. పేద వారికి సమాజంలో ఆరోగ్య భద్రత కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం 25 లక్షల రూపాయల వరకు ఆరోగ్య శ్రీ ద్వారా ఉచిత వైద్య సేవలను అందించే కార్యక్రమంతో పాటు స్మార్ట్ ఆరోగ్య శ్రీ కార్డుల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్.పి సమన్వయంతో స్థానిక ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేసి స్మార్ట్ ఆరోగ్య శ్రీ కార్డుల పంపిణీ తో పాటు ఆరోగ్య శ్రీ సేవలపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించేలా కార్యక్రామాలను జిల్లాలో రేపటి నుండి ప్రారంభించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఏ ప్రభుత్వం ఆలోచన చేయని విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య శ్రీ సేవల పరిధి పెంపు, స్మార్ట్ ఆరోగ్య శ్రీ కార్డుల పంపిణీ, ఆరోగ్య శ్రీ సేవల పై విస్తృత అవగాహన కార్యక్రమాలు, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అమలు, ఫ్యామిలి డాక్టర్ కన్సెప్ట్ ద్వారా ఇంటి వద్ద కె వైద్య సేవలు వంటి అనేక సేవల ద్వారా పేదలకు ఆరోగ్య భరోసా కల్పిస్తున్నట్లు మంత్రి కాకాణి తెలిపారు.

**ఆరోగ్య శ్రీ పై అవగాహన, కొత్త కార్డుల పంపిణీకి అంతా సిద్దం...**

ఈ నెల 19 నుండి డా. వై.ఎస్.ఆర్ ఆరోగ్య శ్రీ కొత్త కార్డుల పంపిణీ, అవగాహనా కార్యక్రమాల నిర్వహణకు అంతా సిద్దం చేశామని జిల్లా కలెక్టర్ యం. హరి నారాయణన్, ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గారి వివరించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో స్మార్ట్ ఆరోగ్య శ్రీ కార్డుల పంపిణీకి మరియు ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించేలా మరియు ఆరోగ్య శ్రీ యాప్ ను డౌన్ లోడ్ చేసేలా ఇప్పటికే డాక్టర్లకు, సిహెచ్వి లకు, ఏ ఎన్ ఏం లకు, ఆశా వర్కర్స్ శిక్షణ పూర్తి చేశామన్నారు. పంపిణీ చేయనున్న కొత్త ఆరోగ్య శ్రీ కార్డులు మరియు ఆరోగ్య శ్రీ ఉచిత సేవల పై ప్రజలకు అవగాహన కల్పించడంలో బాగంగా రూపొందించిన బ్రోచర్స్ జిల్లాకు రావడం జరిగిందన్నారు. జిల్లాలోని 8 నియోజక వర్గాల పరిధిలో మొదటి రోజున మొత్తం 40 గ్రామాల్లో ఈ నెల 19వ తేదీన స్మార్ట్ ఆరోగ్య శ్రీ కార్డుల పంపిణీ, అవగాహన మరియు యాప్ డౌన్ లోడ్ కార్యక్రమాలను ప్రారంభించడం జరుగుతుందని కలెక్టర్, ముఖ్యమంత్రి కి వివరించారు. జిల్లాలో 7,57,754 మందికి ఆరోగ్య శ్రీ కార్డుదారులు వున్నారని, జిల్లా జనాభాలో 90 శాతం ప్రజలు ఆరోగ్య శ్రీ ఉచిత సేవల పరిధిలోకి వస్తారని వివరించారు. జిల్లాలో 120 నెట్ వర్క్ ఆసుపత్రులు ఉండగా వాటిలో 64 ప్రభుత్వ, 28 ప్రవేటు, 28 డెంటల్ నెట్ వర్క్ ఆసుప్రతుల ద్వారా ఉచిత ఆరోగ్య శ్రీ వైద్య సేవలను అందించడం జరుగుచున్నదని వివరించారు. జిల్లాలో ఆరోగ్య శ్రీ పథకం కింద 2019 నుండి నేటి వరకు 2,46,297 మందికి ఆపరేషన్లు చేయించి 549 కోట్ల రూపాయలను ఖర్చు చేయడం జరిగిందన్నారు. అలాగే వై.ఎస్.ఆర్ ఆసరా కింద 1.05,540 మదికి 55 కోట్ల రూపాయలను ఖర్చు చేసినట్లు కలెక్టర్, ముఖ్యమంత్రి గారికి వివరించారు. జిల్లాలోని అన్నీ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆరోగ్య శ్రీ ఉచిత వైద్య సేవలను మెరుగుపర్చడంతో పాటు అవసరమైన వైద్య సిబ్బంది నియామక ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. నేడు సి.హెచ్.సి లలో డెలివరీస్ సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవడం జరిగిందని కలెక్టర్ వివరించారు. జిల్లాలోని అన్నీ సచివాలయాల పరిధిలో 663 జగనన్న ఆరోగ్య సురక్షా శిబిరాలను నిర్వహించి మొత్తం 7,54,498 కుటుంబాలను సర్వే చేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు.

కంటి వెలుగు కార్యక్రమం కింద 60,703 మందికి పరీక్షలు నిర్వహించి 4,922 మందిని రెఫర్ చేయడం జరిగిందని కలెక్టర్, ముఖ్యమంత్రి కి వివరించారు. జనవరి 1 నుండి ప్రారంభించనున్న జగనన్న ఆరోగ్య సురక్ష-2 కార్యక్రామానికి అన్నీ ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు.

# నియోజకవర్గ వైసీపీ నాయకుల మధ్య ఓడూరు గిరిధర్ రెడ్డి చిచ్చు పెడుతున్నాడు.

**నీ ఆటలు శ్రీ కాళహస్తిలో చూపించుకో సూళ్లూరుపేట నియోజకవర్గంలో సాగవు.**

**శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బీఫ్ మధుసూదన్ రెడ్డి మంచి నాయకుడు ఎవరు వివాహం చేసుకున్న 20 .30 వేల రూపాయల వరకు విరాళం ఇచ్చే మంచి మనిషి.**

**నీ ట్రాప్ లో పడి ఎమ్మెల్యే బ్రష్టు పడిపోతున్నాడు గిరి రెడ్డి నీ ఆటలు మా వద్ద సాగవు హెచ్చరించిన ఎన్డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి.**

**786 రఫీ నా కుటుంబ సభ్యుడు నా తమ్ముడు లాంటివాడు చిన్నవాడు నన్ను తిట్టినా నేను సహిస్తాను. అతనిని తప్పుదోవ పట్టించి అతనితో నన్ను తిట్టిస్తున్నారు నా తమ్ముడు తిడితే అది నాకు దీవెన అనుకుంటాను**



**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్.** నాయుడుపేటలోని హిందూ ధర్మ స్మశాన వాటిక వద్ద వైఎస్ఆర్సిపి నాయకులు సోమవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట శాసనసభ్యులు గెలివేటి సంజీవయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎన్డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలనుసారం కట్టుబడి ఉన్నామని వారు ఎలాంటి ప్రెస్ మీట్ లు పెట్టరాదని . అసమ్మతి వాదులతో కలుపుకొని పోతూ పార్టీని బలోపేతం చేసే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విజయసాయిరెడ్డి ఆదేశించడంతో ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ప్రతి ఇంటి గడప తొక్కి పొరపాట్లు ఉంటే సర్దుకోవాల్సిందిగా కోరినప్పటికీ కొంతమంది అసమ్మతివాదులు దొరవారి సత్రం మండలంలో మీటింగ్ పెట్టుకుని ఏ విధంగా చిన్న పెద్ద తేడా లేకుండా ప్రవర్తించారు ప్రతి ఒక్కరికి తెలుసని ఆయన అభిప్రాయపడ్డారు. నియోజకవర్గంలో గత పది సంవత్సరాల నుండి మచ్చలేని నాయకుడు ఎక్కడ రూపాయి ఆశించకుండా అనునిత్యం ప్రజలతో ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేస్తూ మచ్చలేని నాయకుడిలా కిలివేటి సంజీవయ్య అందరి మన్ననలు పొందుతుంటే. శ్రీ కాళహస్తి నియోజకవర్గం లో ఓటు కలిగిన వ్యక్తివి మా నియోజకవర్గంలో నీకు ఓటు కూడా లేదు మా ఎమ్మెల్యేని బ్రష్టు పట్టించాలని మా నాయకుల మధ్య చిచ్చు పెట్టి ఎవరినో దారిని పోయే పుల్లయ్యకు టికెట్ ఇప్పించే ప్రయత్నం చేస్తామని . మా నాయకుల మధ్య చిచ్చు పెడుతున్నారని నీ వల్ల ఏమీ కాదని ఆయన హెచ్చరించారు. 786 రఫీ అనే కుర్రోడు నాకు తమ్ముడు లాంటివాడు . నా కుటుంబ సభ్యుడు అతని వద్ద కూడా నన్ను నానా మాటలు అనిపిస్తున్నావు. అలాగే కట్టా. సుధాకర్ రెడ్డి. మా కుటుంబ సభ్యుడే. దబ్బల శ్రీమంత్ రెడ్డి మా కుటుంబ సభ్యుడి. కలతూరు శేఖర్ రెడ్డి మా కుటుంబ సభ్యుడే వీరందరికీ ఏవో చిన్న చిన్న విభేదాలు ఉండొచ్చు మేము కలుపుకొని పోతాము. వాళ్లు మమ్మల్ని ఎన్ని తిట్టినా మేము వారిని తిట్టము. నా కుటుంబ సభ్యులు మమ్మల్ని విమర్శిస్తే మేము సర్దుకొని పోవడంలో తప్పులేదు. నీవు ఎక్కడి నుంచో వచ్చి మా మధ్య విభేదాలు సృష్టిస్తున్నావు ఇది నీకు మంచి పద్ధతి కాదు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు కౌన్సిలర్లు అభిమానులు పాల్గొన్నారు

## వినియోగదారుల సమస్యలను పరిష్కరించడమే విద్యుత్ అదాలత్ లక్ష్యం

ఎదురయ్యే సేవా లోపాలను సత్వరమే పరిష్కరించి త్వరితగతిన న్యాయం చేకూర్చుతామని తెలిపారు. ఆర్థిక సభ్యులు కె. రామ మోహన్ రావు, స్వతంత్ర సభ్యులు జి.ఈశ్వరమ్మ, సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.విజయన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రూరల్స్ డివిజన్ ఏ. జయకృష్ణా రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ అశోక్,సురేంద్ర, భాను నాయక్ మరియు అసిస్టెంట్ ఇంజనీర్స్ ఎన్.లక్ష్మీ , శివ శంకరయ్య, రాజ బాబు, రాంప్రసాద్, తిరుపతయ్య, శ్రీకాంత్, భాస్కర్, అసిస్టెంట్ అకౌంట్ ఆఫీసర్స్ సుబ్బారావు, ఏడుకొండలు పాల్గొన్నారు.

## సోమిరెడ్డి సత్యాగ్రహ దీక్ష వద్ద ఉద్రిక్తత

వైసీపీ గుండాలు దీక్ష శిభిరం వద్దకు వచ్చి గందరగోళం సృష్టించి దీక్ష భగ్నం చేసే ప్రయత్నం తీవ్రంగా ప్రతిఘటించిన టీడీపీ శ్రేణులు చివరకు సోమిరెడ్డి వద్దకు వచ్చిన పోలీస్ అధికారులు జోక్యం చేసుకొని మీ అనుచరులు మొత్తం పంపించి వేయండి...మీతో పాటు 5 మంది ఉంటే దీక్షకు భద్రత కల్పిస్తామని హామీనివ్వడంతో దీక్షా శిభిరం నుంచి వెనుదిరిగిన టి. డి.పి శ్రేణులు.కొనసాగుతున్న సోమిరెడ్డి సత్యాగ్రహ దీక్ష

## ప్రజలకు ఆరోగ్యశ్రీ మరింత ప్రయోజనకరం - ఎంపీపీ 'కేతా "



**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** ఆత్మకూరు మండలంలోని నువ్వూరుపాడు సచివాలయంలో సోమవారం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్ఠాత్మక ఆరోగ్యశ్రీ 5 లక్షల నుండి 25 లక్షల పరిమితి వరకు పెంచే వర్చువల్ కార్యక్రమాన్ని సర్పంచ్ కటారి దొరసానమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అతిధి గా పాల్గొన్న మండలాధ్యక్షుడు, జిల్లా మండలాధ్యక్షుల సంఘ అధ్యక్షుడు కేతా వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ దేశ చరిత్రలోనే మొదటి సారిగా ఒక ఆరోగ్య పథకం 25 లక్షల వరకు ఉచితంగా సేవలు అందించే మహోన్నత పథకం ఆరోగ్యశ్రీ పథకమని, ఇప్పటికే క్యాన్సర్ వంటి వ్యాధులకు పూర్తి ఉచితంగా అందిస్తున్న ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ఒక్కటేనని ఆయన తెలియజేశారు. ఎంపిడివో ఐజాక్ ప్రవీణ్ మాట్లాడుతూ లబ్ధిదారులకు దిక్సూచిగా ఆరోగ్యశ్రీ యాప్ ప్రతి ఒక్కరి మొబైల్ లో డౌన్లోడ్ చేపించే కార్యక్రమంతో పాటు సేవలు ఎలా పొందాలి వంటి సందేహాలతో పాటు మరియు ఆరోగ్యశ్రీలో చికిత్స తీసుకున్న తర్వాత ఆరోగ్య ఆసరా కూడా ఎంతో ఉపయోగకరమని ఆయన తెలిపారు. వైద్యాధికారి పి.అనూష కుమారి మాట్లాడుతూ వాలంటీర్లు అందరూ యాప్ నందు ఈ కె వై సి పూర్తి చేయాలని, ఆరోగ్య సంబంధిత ఏదేని సందేహాలు ఉన్నా తమను సంప్రదించాలని, ప్రతి ఒక్కరికీ నాణ్యమైన వైద్యం అందించాలనే ప్రభుత్వ ఉన్నత లక్ష్యాన్ని అందరికీ తెలియజేయాలని ఈ సందర్భంగా వారు వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్లు సైదా, జిలానీ, ఎంపిటిసి మెంబర్ గడ్డం సుచిత్ర, దేపూరు సర్పంచ్ రావిళ్ళ వెంకటేశ్వర్లు, వైసీపీ నాయకులు గడ్డం శ్రీనివాసులు రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, రఘురామి రెడ్డి, సచివాలయం సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, వాలంటీర్లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందన పొదుపు అవగాహనా ర్యాలీ



**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** ఆత్మకూరులో సోమవారం ఏ పి ఎస్ పి డి సి ఎల్ ఆధ్వర్యంలో ఇందన పొదుపు అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ నెల14నుండి 20వ తేదీ వరకు ఇందన పొదుపు వారోత్సవాల్లో భాగంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. జనార్ధన్ మాట్లాడుతూ విద్యుత్ అవసరం మేరకు తక్కువగా వాడుకోవాలని, విద్యుత్ ను పొదుపు చేయాలని వినియోగదారులను కోరారు. ఈ కార్యక్రమం లో డి ఈ ఈ వి. సురేష్, ఏ ఈ ఈ లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నాయకుని కుటుంబాన్ని పరామర్శించిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంగోడు నాగేశ్వరరావు



**వెంకటగిరి మేజర్ న్యూస్** తిరుపతి జిల్లా వెంకటగిరిలో ఇటీవల13వ వార్డు తెలుగుదేశం నాయకులు కురుగొండ్ల దొరస్వామి నాయుడు తల్లి నాగభూషణమ్మ అనారోగ్యంతో మరణించారు.ఈ విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టి రాష్ట్ర కార్యదర్శి గంగోడు నాగేశ్వరరావు దొరస్వామి ఇంటికి వెళ్లి ఆయన కుటుంబాన్ని పరామర్శించారు.కురుగొండ్ల దొరస్వామి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని కోరారు.ఆయన వెంట సాయి యాదవ్, చాట రాజ యాదవ్, వెంకటసుబ్బయ్య,వేణు యాదవ్,రవి, సూరి తదితరులు పాల్గున్నారు.



**నెల్లూరు మేజర్ న్యూస్** గ్రామ వార్డు సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్స్/సెక్రెటరీస్ సమస్యలపై ఈరోజు నెల్లూరు జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ (సేసి) కి రెప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా కన్వీనర్ సాయి విశ్వ నాథ్ ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా లోని ఎనర్జీ అసిస్టెంట్స్ అందరూ పాల్గొనడం జరిగింది గ్రామ వార్డు సచివాలయ ఎనర్జీ ఎంప్లాయిస్ అసోసియేషన్ 5 తలపెట్టిన ఎనర్జీ అసిస్టెంట్స్/ సెక్రెటరీస్ సమస్యల పరిష్కారానికి ఈరోజు నెల్లూరు కలెక్టరేట్ ప్రాంగణంలో స్పందన కార్యక్రమంలో నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్ %=%.కుర్మనాథ్ కి రెప్రజెంటేషన్ ఇచ్చి మనం ఎదుర్కొంటున్న సమస్యల్ని వివరించడం జరిగింది

## ఎం.ఆర్.సి. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నిరసన.



**నాయుడుపేట (మేజర్ న్యూస్):**నాయుడుపేట పట్టణంలోని విద్యాశాఖ కార్యాలయం ఎదుట సోమవారం నాడు ఎం ఆర్ సి ఔట్ సోర్సింగ్ సిబ్బంది మరియు కాంప్లెక్స్ సి.ఆర్.పి. లు తమ న్యాయ సమ్మత డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం నాయుడుపేట మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ 1 శాంతికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులు మాట్లాడుతూ, ఒకటవ తేదీకే జీతాలు చెల్లించాలని, అవుట్సోర్సింగ్ ఉద్యోగులను కాంట్రాక్ట్ పద్ధతిలో మార్చాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, తక్షణమే ఎం టి ఎస్ అమలు చేసి వేతనాలు పెంచాలని, వార్షిక బడ్జెట్ విడుదల చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. పైన పేర్కొన్న తమ న్యాయ సమ్మతమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే అమలుపరిచి అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల ను ఆదుకోవాలని కోరారు. తమ న్యాయ సమ్మత డిమాండ్ల సాధనకు త్వరలోనే రాష్ట్రవ్యాప్త నిరసన కార్యక్రమాలను చేపడతామని వారు హెచ్చరించారు.

# అంగనవాడిలు సమస్యలు పరిష్కరించాలని భారీ ర్యాలీ. సిఐటియు.

**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో రాష్ట్రవ్యాప్తంగా అంగనవాడి టీచర్లు, హెల్పర్లు , తమ న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని రాష్ట్రపిలుపు మేరకు అంగనవాడి టీచర్లు, హెల్పర్స్ చేస్తున్న సమ్మె ఏడోవ రోజుకు చేరుకుంది. సోమవారం కావలి పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం నుండి భారీ ర్యాలీగా బయలుదేరి ఉదయగిరి బిజీ సెంటర్ నుండి ఆర్డీఓ కార్యలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడే బైటాయించి సాయంత్రం 4 గంటల వరకు ధర్నా నిర్వహించారు.అంగనవాడి టీచర్లు హెల్పర్లు బాక్సులలో తెచ్చుకున్న భోజనాలను ఆర్డిఓ ఆఫీసు ఆవరణంలో అక్కడే గ్రూపు, గ్రూపులుగా కూర్చుని భోజనం చేశారు.ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్కె రేహన బేగం, సి ఐ టి యు జిల్లా కార్యదర్శి కే పెంచల నరసయ్య, పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ, అంగన్ వాడి టీచర్లు సమస్యలను ప్రభుత్వం పట్టించుకోలేదని అందువల్లనే నిరవధిక సమ్మెను చేస్తున్నామని ప్రభుత్వం అంగనవాడిలకు ఇచ్చిన వాగ్దానాలను నేటికీ అమలు చేయలేదని చేయకపోగా వీరిపై నిర్బంధాన్ని విధిస్తున్నారని, ఇలాంటి నిర్బంధాలకు భయపడేది లేదని పోరాటాలలో అంగనవాడి టీచర్లు ఆరితేరి ఉన్నారని, గత ప్రభుత్వంలో ఎన్నో సమస్యలను ఎదుర్కొని అంగనవాడీలు నిలబడ్డారని తరువాత తెలుగుదేశం పార్టీ ఓడిపోయిందని, ఇప్పుడు ఈ ప్రభుత్వానికి కూడా అదే పరిస్థితి రాబోతుందని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం



అంగనవాడి టీచర్లు, హెల్పర్లు న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించి సమ్మె విరమింప చేయాలని లేని పక్షంలో పోరాటం ఉద్రతం చేస్తామని పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కరించు కుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు టి మాల్యాద్రి, తుమ్మల వెంకయ్య, సిఐటియు నాయకులు నరహరి ,వై కృష్ణమోహన్, బి కిష్టయ్య, అంగనవాడి వర్కర్స్ యూనియన్ నాయకులు కే రఘురావమ్మ ,వజ్రమ్మ, సుభాషిని ,విజయలత, రాధిక, సుకన్య, సౌజన్య, తులసి, తదితరులు పాల్గొన్నారు.

# బాలిరెడ్డిపాలెంలో అయోధ్య శ్రీరామ అక్షతార్చనం.

**వాకాడు మేజర్ న్యూస్** తిరుపతి జిల్లా వాకాడు మండలం బాలిరెడ్డిపాళెం గ్రామంలోని శ్రీ పట్టాభిరామాలయంలో అయోధ్య నుండి పంపబడిన అక్షతలకు విశేష పూజాదికాలను వాకాడు సొసైటీ చైర్మన్ కొడవలూరు దామోదరరెడ్డి చేత ఆలయ ప్రధాన అర్చకులు దీవి అనంతాచార్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా కొడవలూరు దామోదరరెడ్డి మాట్లాడుతూ హిందువుల శతాబ్దాల కల సాకారం అయ్యే శ్రీరామ మందిరం జనవరి 22వ తేదీన ప్రాణ ప్రతిష్ట జరుపుకుంటున్న శుభ సందర్భంగా అయోధ్య శ్రీరామ మందిరం నుండి దేశవ్యాప్తంగా అక్షతలను డిసెంబర్ నెలలో పంపడం జరిగిందని , మన రాష్ట్రంలో విశ్వహిందూ పరిషత్తు ద్వారా జిల్లాలకు, తద్వారా మండలాలకు వాటిని సమరసత సేవా సంస్థ ద్వారా అందించడం జరిగిందన్నారు. వాకాడు, చిట్టమూరు రెండు మండలాలలోని 40 పంచాయితీలకు సంబంధించి అక్షతలను తన స్వగ్రామమైన బాలిరెడ్డిపాళెం లోని శ్రీ పట్టాభిరామాలయానికి రావడం చాలా ఆనందకరమైన, అదృష్టకరమైన విషయం అన్నారు. ఆలయ అర్చకులు దీవి అనంతాచార్యులు మాట్లాడుతూ ఈనెల 15వ తేదీ నుండి 2024 జనవరి ఒకటవ తేదీ వరకు విశేషంగా పూజలు చేయబడినటువంటి అక్షతలను జనవరి ఒకటవ తేదీ నుండి 20వ తేదీ లోపు గ్రామాలలోని ప్రతి కుటుంబానికి అందేలా సమరసత సేవా సంస్థ ఏర్పాట్లు చేస్తున్నదని ఈ అక్షతలను జనవరి 22వ తేదీన



అయోధ్యలోని శ్రీరామ మందిర ప్రాణప్రతిష్ట ముహూర్త సమయంలో రామ నామాన్ని జపించి శిరసున దాల్చడం ద్వారా శ్రీరామ మందిర ప్రాణ ప్రతిష్ట లో పాల్గొన్నంతటి అదృష్టం కలిగేలా ఈ ఏర్పాట్లను చేస్తున్నారన్నారు.కార్యక్రమంలో దువ్వూరు మనోహర్ రెడ్డి, బుర్లా నరేంద్ర రెడ్డి, కిషోర్, వినయ్, అశోక్, శ్రీరామసేన అధ్యక్ష, కార్యదర్శులు కొడవలూరు హరీష్ రెడ్డి, పోలిపాటి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ బియ్యం అందక తహసిల్దార్ కార్యాలయం ముట్టడి

**బాధితులకు పరిహారం ఇవ్వడంలో వీడని చిక్కుముడులు**

**అత్యుత్సాహం ప్రదర్శించిన వీఆర్వోలు**

**ఒకే గ్రామంలో అరకొరగా ఎస్టీలకు పంపిణీ ..తెల్ల రేషన్ కార్డుదారులకు ఎస్సీలకు మొండి చేయి**

**ప్రజా ప్రతినిధులు ,అధికారులు స్పందించి సాయం చేయాలని వేడుకుంటున్న ఎస్సీ ,ఎస్టీలు**

**వరద సాయం అందరికీ అందేలా ప్రతిపాదనలు పంపాం- తాసిల్దార్ పద్మావతి**

**కోట,మేజర్ న్యూస్** తుఫాన్ కారణంగా తీవ్రంగా నష్టపోయిన వరద బాధితులకు తుఫాన్ బియ్యం అందకపోవడంతో ఆగ్రహించిన 200 మంది మహిళలు గ్రామస్తులు సోమవారం కొక్కుపాడు గ్రామ సచివాలయానికి తాళం వేసి సిబ్బందిని బయటకు పంపారు.అనంతరం కోట తాసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించి నిరసన తెలిపి తహసిల్దార్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తుఫాన్ తీరం దాటి పది రోజులు కావస్తున్న ఇంతవరకు వరద సాయం ఇవ్వడం లో జాప్యం ఎందుకు జరుగుతుందో మాకు అర్థం కావడం లేదన్నారు.



ప్రభుత్వమే పరిహారం ఇవ్వకుండా నాటకాలు ఆడుతుందా.. లేక అధికారులే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారా తెలియడం లేదన్నారు. కొక్కుపాడు గ్రామంలో సంబంధిత వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది గ్రామంలో పర్యటించి ప్రతిపాదనలు సిద్ధం చేసి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని ఎవరిని సంప్రదించకుండా గ్రామంలో 500 తెల్ల రేషన్ కార్డులుకు గాను132 మందికి మాత్రమే వరద సాయం అందించి అత్యుత్సాహం ప్రదర్శించారన్నారు.గ్రామంలో అరకొరగా ఎస్టీలకు పంపిణీ చేసి తెల్లారేషణ్ కార్డుదారులకు, ఎస్సీలకు మొండి చేయి చూపించారని ఆవేదన వ్యక్తం చేశారు. తాసిల్దార్ మాకు తుఫాను బియ్యం ఎప్పుడు ఇస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజా ప్రతినిధులు అధికారులు ,వెంటనే స్పందించి మాకు వరద సాయం అందించాలని ఎస్సీ ఎస్టీలు వేడుకున్నారు. గ్రామ పెద్దలు ఎరటపల్లి మధుసూదన్ రెడ్డి గారు తాసిల్దార్ పద్మావతి తో మాట్లాడి గ్రామస్తులను శాంతింపజేశారు . అనంతరం తాసిల్దార్ మాట్లాడుతూ వరద సాయం గ్రామంలో అందరికీ అందించే విధంగా ప్రతిపాదనలు పంపాం అందరికీ త్వరలోపరిహారం అందజేస్తామని తెలిపారు.

# ఎమ్మార్సీ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి



**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** విద్యా వనరుల కేంద్రంలో పనిచేసే ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం చెల్లించాలని వారంతా కోరుతున్నారు. ఆత్మకూరులోని ఎమ్మార్సీ కేంద్రంలో సోమవారం ఎం ఈ వో నజీర్ బాషా కు ఎమ్మార్సీ ఉద్యోగులు సమ్మె నోటీసు అందచేశారు తాము అనాదిగా కోరుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వారు పేర్కొన్నారు. గత 3నెలలుగా తమకు జీతాలు అందలేదన్నారు. తమకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని తదితర డిమాండ్లను ఆమోదించాలని, లేదంటే తాము తమ యూనియన్ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మెకు దిగుతామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఎమ్మార్సీ ఉద్యోగి గౌస్ బాషా, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ లు, సి ఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డ్ ఉపాధ్యాయులకు సన్మానం





**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మహిమలూరు (మెయిన్) లో సెప్టెంబర్ 5 న ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు, పొందిన, జూన్ లో జరిగిన బదిలీలలో బదిలీ అయిన ఉపాధ్యాయులను సోమవారం ఘనంగా సన్మానించారు. వెన్నవాడ పాఠశాలకు వెళ్లి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన కలిశెట్టి రవీంద్ర కుమార్ , అలాగే మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొంది ఈ పాఠశాలలో పనిచేస్తున్న %జష్ట్ర%. రమేష్ బాబు, మరియు %దీ%.వెంకటేశ్వర్లు లను పేరెంట్స్ కమిటీ చైర్మన్ %ూ%. హరి, ప్రధానోపాధ్యాయులు %ూఖ%. ఇస్మాయిల్ మరియు ఉపాధ్యాయులు పేరెంట్స్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. ఆ ఉపాధ్యాయులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. వారు విద్యార్థులకు నాణ్యమైన బోధన గావించారని, మెరుగైన విద్యాసేవాలందించారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్ డి .ఎం డి . రఫీ, ఏ . వెంకటేశ్వర్లు దయాకర్ ,రేవతి, రసూల్ , సబిహ గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో కదం తొక్కి గళం విప్పిన అంగన్వాడీలు





### - నినాదాలతో హోరెత్తిన పట్టణం

**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం తమ న్యాయమైన కోర్కెలను ఆమోదించకుండా నిర్లక్ష్యం చేస్తున్నందుకు నిరసనగా ఆత్మకూరులో సోమవారం కాదంతోక్కి గళమెత్తి నినాదాలతో హోరెత్తించారు. తమ కోర్కెల సాధన కోసం అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన నిరవధిక సమ్మె ఆత్మకూరులో కూడా చేపట్టిన విషయం తెల్సిందే కాగా సమ్మె 7వ రోజుకు చేరుకొని కొనసాగిస్తోంది. ప్రతి రోజూ ఆత్మకూరులోని ఐ సి డి ఎస్ కార్యాలయం ఎదుట వారు నిరసన కార్యక్రమం నిర్వహిస్తుండడం,సి ఐ టి యు ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి సి పి ఎం, తెలుగుదేశం, జనసేన, కాంగ్రెస్ పార్టీలు, వివిధ ఉద్యోగ, ప్రజా సంఘాల వారంతా మద్దతిస్తున్న విషయం తెలిసిందే.కాగా సోమవారం అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు, మద్దతిచ్చే పార్టీల, సంఘాల ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు వందలాదిమంది బ్యానర్లు,ప్లే కార్డులు చేతబూని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో హోరేతిస్తూ స్థానిక ఆర్టీసీ డిపో నుండి ఎల్ ఆర్ పల్లి, సోమశిల రోడ్ సెంటర్, బి ఎస్ ఆర్ సెంటర్, క్రిస్టియన్ పేట ల మీదుగా స్థానిక ఆర్డీవో కార్యాలయం వరకు పెద్ద ఎత్తున ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం ప్రాంగణం లో వారంతా బైటాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ఆధ్వర్యం వహిస్తున్న అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ కమిటీ ప్రధాన కార్యదర్శి పి రాధ, వివిధ సంఘాల నాయకులు ప్రసంగించారు. న్యాయమైన అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తూ ఉద్యమాన్ని అణగదొక్కే ప్రయత్నాలు చేస్తున్నారని, అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగులగొట్టి సచివాలయం సిబ్బంది చేత నిర్వహిస్తామని, టీచర్ల చేత నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రయత్నిస్తుండడం అత్యంత శోచనీయమని వారంతా ముక్త కంఠం తొ వ్యతిరేకించారు. ప్రభుత్వం పై వారంతా విమర్శల వర్షం కురిపించారు. అంగన్వాడీలకు కనీస వేతనాలు కెల్కించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పనికి తగిన సమాన వేతనం



చెల్లించాలని, గ్రాట్యుటీ అమలుచేయాలాలి, పెన్షన్ సౌకర్యం కల్పించాలని, తదితర 11డిమాండ్లు ఆమోదించాలని వారు డిమాండ్ చేశారు. న్యాయమైన ఈ కోర్కెలను ప్రభుత్వం ఆమోదించేంత వరకు సమ్మె విరమించేది లేదని, మరింత ఉదృతం చేస్తామని వారంతా హెచ్చరించారు. వారు స్థానిక ఆర్ డి వో కె. మధులత కు ఒక వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమం లో తెలుగుదేశం,సి పి ఎం, సి ఐ టి యు, కాంగ్రెస్, తదితర సంఘాల నాయకులు దావా పెంచలరావు, ఖాదర్ బాషా,డేవిడ్ రాజు,సంధాని, అన్వర్ బాషా,నాగయ్య, లక్ష్మీపతి, హాజరత్తయ్య, శివప్రసాద్, వన్నం నాగరాజు, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ కమిటీ ప్రాజెక్ట్ కమిటీ ప్రధాన కార్యదర్శి పి. రాధ,అనంతసాగరం ప్రాజెక్ట్ ప్రధాన కార్యదర్శి నాగమణి,సెక్టార్ లీడర్లు ఆర్ సుప్రజ, కె. రమణమ్మ, ఎస్ విజయమ్మ, మస్తానమ్మ, పద్మావతి, విజయలక్ష్మి, విజయమ్మ, రూతమ్మ, పుష్పకళ, జమీల, విజయరాణి, శ్రీదేవి, సునీత, ఆత్మకూరు, అనంతసాగరం, మర్రిపాడు, ఏ ఎస్ పేట, సంగం, చేజర్ల మండలాల అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో 7వ రోజుకు చేరి కొనసాగుతున్న అంగన్వాడీల సమ్మె





**ఆత్మకూరు, మేజర్ న్యూస్:** ప్రభుత్వం తమ న్యాయమైన కోర్కెలను ఆమోదించేంత వరకు సమ్మె విరమించేది లేదని అంగన్వాడీలు వెల్లడించారు. ప్రభుత్వం తమ న్యాయమైన కోర్కెలు ఆమెదించకుండా నిర్లక్ష్యం చేస్తున్నందుకు నిరసనగా ఆత్మకూరులో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ ఆధ్వర్యంలో గత మంగళవారం చేపట్టిన నిరవదిక సమ్మె సోమవారంకు 7వ రోజుకు చేరుకొని కొనసాగుతోంది. తమ కోర్కెల సాధన కోసం అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన నిరవధిక సమ్మె ఆత్మకూరులో కూడా చేపట్టిన విషయం తెల్సిందే కాగా సమ్మె 7వ రోజుకు చేరుకొని కొనసాగిస్తూ ప్రతి రోజూ ఆత్మకూరులోని ఐ సి డి ఎస్ కార్యాలయం ఎదుట వారు నిరసన కార్యక్రమం నిర్వహిస్తుండడం,సి ఐ టి యు ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి సి పి ఎం, తెలుగుదేశం, జనసేన, కాంగ్రెస్ పార్టీలు, వివిధ ఉద్యోగ, ప్రజా సంఘాల వారంతా మద్దతిస్తున్న విషయం తెలిసిందే.సోమవారం వారు పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన నిర్వహించి స్థానిక ఆర్డీవో కార్యాలయం ప్రాంగణం లో వారంతా బైటాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ఆధ్వర్యం వహిస్తున్న అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ కమిటీ ప్రధాన కార్యదర్శి పి రాధ, వివిధ సంఘాల నాయకులు ప్రసంగించారు. న్యాయమైన అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తూ ఉద్యమాన్ని అణగదొక్కే ప్రయత్నాలు చేస్తున్నారని, అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగులగొట్టి సచివాలయం సిబ్బంది చేత నిర్వహిస్తామని, టీచర్ల చేత నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రయత్నిస్తుండడం అత్యంత శోచనీయమని వారంతా ముక్త కంఠం తొ వ్యతిరేకించారు. ప్రభుత్వం పై వారంతా విమర్శల వర్షం కురిపించారు. అంగన్వాడీలకు కనీస వేతనాలు కెల్కించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పనికి తగిన సమాన వేతనం చెల్లించాలని, గ్రాట్యుటీ అమలుచేయాలాలి, పెన్షన్ సౌకర్యం కల్పించాలని, తదితర 11డిమాండ్లు ఆమోదించాలని వారు డిమాండ్ చేశారు. న్యాయమైన ఈ కోర్కెలను ప్రభుత్వం ఆమోదించేంత వరకు సమ్మె విరమించేది లేదని, మరింత ఉదృతం చేస్తామని వారంతా హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం,సి పి ఎం, సి ఐ టి యు, కాంగ్రెస్, తదితర సంఘాల నాయకులు దావా పెంచలరావు, ఖాదర్ బాషా,డేవిడ్ రాజు,సంధాని, అన్వర్ బాషా,నాగయ్య, లక్ష్మీపతి, హాజరత్తయ్య, శివప్రసాద్, వన్నం నాగరాజు, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ కమిటీ ప్రాజెక్ట్ కమిటీ ప్రధాన కార్యదర్శి పి. రాధ,అనంతసాగరం ప్రాజెక్ట్ ప్రధాన కార్యదర్శి నాగమణి,సెక్టార్ లీడర్లు ఆర్ సుప్రజ, కె. రమణమ్మ, ఎస్ విజయమ్మ, మస్తానమ్మ, పద్మావతి, విజయలక్ష్మి, విజయమ్మ, రూతమ్మ, పుష్పకళ, జమీల, విజయరాణి, శ్రీదేవి, సునీత, ఆత్మకూరు, అనంతసాగరం, మర్రిపాడు, ఏ ఎస్ పేట, సంగం, చేజర్ల మండలాల అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ధర్మ వంటశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కిలివేటి.







**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్.**నాయుడుపేట మున్సిపల్ పరిధిలోని స్వర్ణముఖి నది తీరాన ఏర్పాటు చేసి ఉన్న హిందూ ధర్మ స్మశాన వాటిక వద్ద సోమవారం కమిటీ సభ్యులు నూతనంగా నిర్మించిన వంటశాలను సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య ప్రారంభించారు. అనంతరం వంటశాలలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూ స్మశాన వాటిక గౌరవ అధ్యక్షులు కలికి మాధవరెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి నెల్లూరు జిల్లాలోనే ఎక్కడా లేని విధంగా మంచి వాతావరణంలో హిందూ ధర్మ స్మశాన వాటికను అనేకమంది దాతల సహాయముతో ఏర్పాటు చేసి నాయుడుపేట ప్రజలకు అందచేయడం జరిగిందని ఆయన తెలిపారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ హిందూ స్మశాన వాటి వద్ద విధులు నిర్వహిస్తున్న వారు ఎంతో స్వచ్ఛందంగా సేవలు అందిస్తున్నారని నాయుడుపేట మండలంలో ఉండే కాకుండా చుట్టు ప్రక్కల మండలాలలో ఎక్కడ ఎవరు చనిపోయిన బాక్స్ వాహనాన్ని ఎంత రాత్రి అయినా అలుపు లేకుండా అందిస్తున్న స్మశాన వాటిక మేనేజర్ కుమార్ ని పలువురు అభినందించి శాలబాలతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ ఎవరు ఎన్ని మండలాలు ఎక్కిన చివరికి ప్రశాంతంగా చేరే స్థలం స్మశాన వాటిక. ఇక్కడ ఇన్ని వసతులతో ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులు అందరినీ ఆయన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అనంతరం అక్కడ ఉన్న సిబ్బందిని శాలవాలతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ నాయకులు అధ్యక్షులు సురేష్ శెట్టి. నాయుడుపేట ఏఎంసి చైర్మన్ తంబి రెడ్డి జనార్ధన్ రెడ్డి. నాయుడుపేట మండల కన్వీనర్ తంబి రెడ్డి సుబ్రమణ్యం రెడ్డి. మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక. నాయుడుపేట ఎంపీపీ గురుకుల ధనలక్ష్మి. వైసిపి నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి. మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకట కృష్ణారెడ్డి. మున్సిపల్ కౌన్సిలర్ పాపా రెడ్డి చంద్రారెడ్డి. కౌన్సిలర్ దారా రవి. కౌన్సిలర్ పాలేటి నాగార్జున. కౌన్సిలర్ అశోక్. కౌన్సిలర్ సరిత. మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ షేక్ జరీనా. ఆర్యవైశ్య సంఘ నాయకులు. తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో పంచాయతీ సెక్రెటరీ మృతి.

**పొదలకూరు మేజర్ న్యూస్..** పంచాయతీ పరిధిలో లోని చిట్టేపల్లి తిప్పవద్ద సోమవారం రాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. బైక్పై వెళ్తున్న చంద్రశేఖర్ గేదెను ఢీ కొట్టి రోడ్డుపై పడిపోయాడు.తలకు తీవ్ర గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఇతను పొదలకూరు మండలంఆ ర్.వై .పాలెం లో పంచాయతీ సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్నారు. పొదలకూరు వచ్చి తిరిగి ఆర్.వై.పాలెం వెళుతుండగా ప్రమాదం జరిగింది . ఈ ఘటనపై స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.

# మతాన్ని రాజకీయాలతో ముడి పెట్టవద్దు.







**జమాత్ అంటే ముస్లిం మతం కి సంబంధించిన ఇస్లాం మార్గాన్ని నడిపించే కార్యక్రమం.**

**ముస్లింలు ఏ రాజకీయ పార్టీలకు ఏ ఒక్క వ్యక్తి మార్గంలో నడిచే ప్రసక్తే లేదు.**

**భారతదేశంలో ముస్లింలు అన్ని మతాలకు కులాలకు అనుచరించి దైవ ప్రవక్త మార్గంలో నడిచే వారు ముస్లింలు.**

**వైసిపి ప్రభుత్వానికి కానీ నియోజకవర్గ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య కానీ మేము వ్యతిరేకులము కాము.**

**ఓటు అనేది ఒక వ్యక్తిగతమైన అభిప్రాయం తన ఓటు హక్కును ఏ ఒక్కరు శాసించే హక్కు లేదు.**

**నాయుడుపేట ముస్లిం మత పెద్దల హితవు.**

**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** మతాన్ని రాజకీయాలతో ముడి పెట్టవద్దు. వ్యక్తిగత స్వార్థాల కోసం ఇస్లాం మతాన్ని రాజకీయాలతో ముడి పెట్టకూడదని నాయుడుపేట ముస్లిం మత పెద్దలు నూర్ మజీద్ మౌలానా యూసుఫ్. అమీర్ షావలి మజీద్ మౌలానా హర్షఫ్ అలీ హితవు పలికారు. సోమవారం నాయుడుపేట పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నాయుడుపేట తబ్లిఖ్ జమాత్ కు సంబంధించిన మత పెద్దలు ప్రసంగిస్తూ ఇటీవల కొంతమంది ముస్లిం నాయకులు తమ వర్గ ప్రయోజనాల కోసం జమాత్ సభ్యులు అందరూ రాజకీయంగా ఒక వ్యక్తి ని ఎదుర్కోవటానికి కృషి చేస్తారని ప్రచారం చేసుకోవడం తమ దృష్టికి వచ్చిందని, కానీ తబ్లిక్ జమాత్ అందుకు అనుమతించదని తెలిపారు. ముస్లిం మతానికి చెందిన జమాత్ ఇప్పటివరకు రాజకీయాలకు అతీతంగా ఆధ్యాత్మిక రంగంలో తమ సేవను కొనసాగిస్తుందని, భవిష్యత్తులో కూడా మతపరమైన కార్యక్రమాలను మాత్రమే నిర్వహిస్తామని రాజకీయ కార్యక్రమాలను గాని ప్రసంగాలను గాని అనుమతించే ప్రశ్న ఉండదని వారు పేర్కొన్నారు. అనంతరం డెంటల్ డాక్టర్ మహమ్మద్ అలీ మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయుడుపేట వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షుడు మున్సిపల్ వైస్ చైర్మన్ 786 రఫీ తమ స్వార్థం కోసం మతాన్ని వాడుకోవాలని చూస్తున్నరు ఎమ్మెల్యే పై తనకు ఉన్నటువంటి భేదభిప్రాయాలతో వ్యక్తిగత అభిప్రాయాలను మతాన్ని తీసుకురావడం మంచి పద్ధతి కాదన్నారు. సులూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ముస్లింలకు ఏనాడు ద్రోహం చేయలేదని అలాగే దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ముస్లింలకు ఐదు పర్సెంట్ రిజర్వేషన్ కల్పించిన ఘనత వారికే దక్కిందన్నారు. అందుకే ముస్లింలు రాజశేఖర్ రెడ్డి కుమారుడైన వైయస్ జగన్మోహన్ రెడ్డి కి అండగా ఉంటారు అన్నారు. అలాగే సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్యకు అండగా మేము ఉన్నాము అని ఆయన అన్నారు. రాజకీయ స్వలాభం కొరకు ఇస్లాం మతం అంగీకరించదని ఇప్పటికైనా జగన్మోహన్ రెడ్డిని అభిమానించి మళ్లీ అధికారంలోకి తీసుకురావాలని ఆశయం ఉన్న ప్రతి నాయకుడు కార్యకర్త ఒక్కటి అవ్వాలని కోరారు. నాయుడుపేట పట్టణానికి చెందిన కింగ్స్ వే టైలర్స్ అధినేత షేక్ జిలాని భాషా మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో వర్గాలంటూ లేవని ప్రతి ఒక్కరూ జగనన్న వర్గమేనని తెలిపారు. నాయుడుపేటకు చెందిన వైసిపి నాయకుడు మీరు కమ్యూనిటీ నాయకుడా, ప్రజా ప్రతినిదా అని ప్రశ్నించారు. సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య గత పది సంవత్సరాల నుండి నియోజకవర్గంలో అన్ని వర్గాలతో మమేకమై విపత్కర పరిస్థితిలో ప్రతి ఒక్కరికి అండగా నిలిచి తన సేవలను అందిస్తు మంచి పేరు తెచ్చుకున్న నాయకుడని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అంతేకాకుండా ముస్లింలలో అత్యధిక మెజార్టీ వైసీపీ ప్రభుత్వానికి మొగ్గు చూపుతారని ఆయన తెలియజేశారు. దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి అభిమానులే నేడు జగన్మోహన్ రెడ్డి సారథులని ఆయన తెలియజేశారు. వ్యక్తిగత ద్వేషాలు ఉంటే కూర్చొని పరిష్కరించుకోవలె తప్ప చిన్న పెద్ద తేడా లేకుండా స్థాయికి మించి మీడియా ముందు మాట్లాడటం మంచి లక్షణాలు కాదని ఆయన తెలిపారు. అందరం వైసిపి పార్టీకి చెందిన వారిమే చిన్న చిన్న విభేదాలు ఉంటే కూర్చొని పరిష్కరించుకోవాలే తప్ప మీడియా ముందు ఒకరిపై ఒకరు దూషించుకోవడం మంచి పరిణామం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ షేక్ షబ్బీర్. వైసిపి కార్యకర్త లు సయ్యద్ ఇస్మాయిల్. షేక్ రహంతుల్లా. షేక్ అన్సర్. షేక్ షరీఫ్. షేక్ జిలాని. షేక్ ఇషాంద్. షేక్ అమీర్ భాషా. తదితర ముస్లిం సోదరులు పాల్గొన్నారు

## 80 మంది పాడి పరిశ్రమ రైతులకు సంపూర్ణ దాణామృతం పంపిణీ.



**ముత్తుకూరు, డిసెంబర్ 18( మేజర్ న్యూస్)** ముసునూరు వారి పాలెం గ్రామ సచివాలయం పరిధిలో పశుసంవర్ధ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేసిన సంపూర్ణ దానామృతం పాడి పరిశ్రమ రైతులకు పశుసంవర్ధక శాఖ పంపిణీ చేసింది. సోమవారం పశువైద్యశాల నందు పైన పురం, ముసునూవారిపాలెం గ్రామ సర్పంచులు కావలి విజయ్ కుమార్ ,జనార్దన్ రెడ్డి పంపిణీ చేశారు. రెండు టన్నుల సంపూర్ణ దానామృతం బ్యాగులను పాడి పరిశ్రమ రైతాంగానికి ఇచ్చారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి సహకారంతో పాడి పరిశ్రమ రైతులకు ఈ దాణ వచ్చిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పశు పోషకులు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు

# రైతులతో ఇరిగేషన్ అధికారులు సాగునీరుపై చర్చలు...





### ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి చొరవతో..

### వైసీపీ నేత.కె. రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో..

### కావలి కాలువకు 100 క్యూసెక్కుల నీటిని విడుదల...

**సంగం.మేజర్ న్యూస్.** సంగం లోని స్థానిక ఇరిగేషన్ గెస్ట్ హౌస్ లో ఎమ్మెల్యే మేకపాటి విక్రం రెడ్డి ఆదేశాలతో కావలి కాలువ ఈ ఈ శ్రీనివాసులు, డి ఈ వెంకట రమణయ్య, మండల వైసీపీ నేత కే. రఘునాథ్ రెడ్డి, కావలి కాలువ రైతులతో సమావేశం సోమవారం నిర్వహించారు. వైసీపీ నాయకులు రఘునాథ్ రెడ్డి అధ్వర్యంలో అధికారులు కావాలి కాలువకు సాగునీరు అందించే సాధ్యసాద్యాలపై రైతుల నుండి పలు సలహాలు సూచనలు తీసుకున్నారు. తమ కావలి కాలువకి సాగునీరు విడుదల చేసే సమయం ఆలస్యం అయ్యే కొద్ది తమ నారుమడులు ఎండిపోయే పరిస్థితి ఉందని ప్రస్తుతానికి 100 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని రైతులు అధికారులకు విన్నవించారు. అధికారులు స్పందించి వెంటనే వంద క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా రైతులు తమ సమస్యలను చెప్పిన వెంటనే స్పందించి అధికారులతో సమావేశం ఏర్పాటు చేయించి రైతులకు సాగునీరు విడుదల చేయించిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డికి, వైసిపి నేత రఘునాథ్ రెడ్డికి రైతులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కావలి కాలువ ఏ ఈ రమణయ్య, రైతులు పెరుమళ్ళ రవీంద్రబాబు,తోకల మురళి,తోకల శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రంధి మరణం కావలి పట్టణ ప్రజలకు తీరని లోటు.





### రాజకీయ ప్రముఖులు నాయకులు సంతాపం.

**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణ రాజకీయ అపర చాణిక్యుడు ఎంతోమందికి రాజకీయ విలువలు నేర్పిన వ్యక్తి ఎంతోమందిని కావలి పట్టణంలో వార్డు కౌన్సిలర్స్ గా నిలబెట్టి తన రాజకీయ చతుర్లతో వారిని గెలిపించి రాజకీయాలకు అర్థం నేర్పిన వ్యక్తి అని విశ్లేషకులు చెప్తున్నారు. సుదీర్ఘంగా సుమారు ఎన్నో సంవత్సరాల తన రాజకీయంలో విజయం సాధించిన వ్యక్తి తిరుగులేని వ్యక్తిగా ఎదిగిన నాయకుడు గ్రంధి యానాద్ శెట్టి ఆయన మున్సిపల్ చైర్మన్ గా వైస్ చైర్మన్ గా మార్కెటింగ్ చైర్మన్గా ఎన్నో పదవులు అలంకరించిన వ్యక్తి సోమవారం కొన్ని అనారోగ్యాల కారణాలవల్ల మరణించారు దురదృష్టకర మైన విషయం గత కొద్ది కాలం క్రితం వారి సతీమణి కూడా మరణించడం చాలా బాధాకరమని కావలి పట్టణ ప్రముఖులు తెలిపారు. ఈ విషయం కావలి పట్టణము నియోజకవర్గము జిల్లావ్యాప్తంగా ఆయన మరణించిన విషయాన్ని తెలిసిన నాయకులు ప్రజలు స్వచ్ఛంద సేవా సంస్థ వారు డాక్టర్లు ఎంతో తమ బాధని వ్యక్తపరిచారు. ఆ రీతిగా విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి ఆయన గృహానికి వెళ్లి సంతాపం తెలిపి ఆ కుటుంబ సభ్యులను ఓదార్చారు ఆయన మాట్లాడుతూ, ప్రజలకు మంచి కమ సర్వీస్ చేసే నాయకుని కోల్పోయామని మనోవేదనతో మాట్లాడారు మాజీ మంత్రి కలికి యానాదిరెడ్డి తర్వాత అంతటి వానిగా ఎదిగిన వ్యక్తి అని ఆయన లేని లోటు తీర్చలేము అని ఆయన తెలిపారు. కావలి పట్టణ నియోజకవర్గ ప్రజలకు ఏ కష్టం వచ్చిన నేనున్నాను అని భరోసా కల్పించే వ్యక్తి అని ఆయన వివరించారు. అలాగే ఆయన మరణానికి తెలుగుదేశం పార్టీ నాయకులు కావ్య కృష్ణారెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. అలాగే పి ఎస్ ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు పసుపులేటి సుధాకర్, మాలేపాటి సుబ్బనాయుడు మరియు ఎంతోమంది ప్రముఖులు ఆయనకు సంతాపం వ్యక్తం చేసినారు.

# నేతాజీ వికాస్ కు బ్రెయిన్ ఫీడ్ ఎక్సెలెన్స్ అవార్డు



**వింజమూరు మేజర్ న్యూస్**వింజమూరులోని నేతాజీ వికాస్ స్కూలుకు బ్రెయిన్ ఫీడ్ ఎక్సెలెన్స్ అవార్డు లభించినట్లు నేతాజీ వికాస్ విద్యాసంస్థల చైర్మన్ కె.వి రత్నం పేర్కొన్నారు. స్థానిక నేతాజీ వికాస్ పాఠశాలలో సోమవారం ఎక్సెలెన్స్ అవార్డు పట్ల అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయస్థాయిలో 2023 24 విద్యా సంవత్సరానికి దేశంలో 700 పాఠశాలలకు ఈ అవార్డు లభించిందన్నారు. నెల్లూరు జిల్లాలో ఆరు పాఠశాలల కి ఈ అవార్డు అందుకోగా అందులో తమ సంస్థ ఉండటం సంతోషంగా ఉంది అన్నారు. విద్యా ప్రమాణాలు పాఠశాలలో మౌలిక వసతులు, బోధనా నాణ్యత, విద్యార్థుల ప్రతిభ, వంటి ప్రామాణికాలను దృష్టిలో పెట్టుకొని ఈ అవార్డు ఎంపిక జరిగిందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రుల సమిష్టి కృషితో ఈ అవార్డు సాధించామన్నారు. ఈ అవార్డు ఎంపిక కావడం పట్ల తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యాన్ని మరియు ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్ మధుసూదన్ రెడ్డి ప్రధానోపాధ్యాయులు గురు స్వామి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## గొట్టికాటి రవీంద్రారెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్.



**చిట్టమూరు మేజర్ న్యూస్** చిట్టమూరు మండలం మొలకలపూడికి చెందిన వైకాపా సీనియర్ నాయకులు గొట్టికాటి రవీంద్రారెడ్డిని శాసన మండలి సభ్యులు మేరిగ మురళీధర్ సోమవారం పరామర్శించారు. గత కొంతకాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న రవీంద్రారెడ్డి సెప్టెంబర్ లో బెంగళూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్స చేయించుకున్నారు. బెంగళూరులోనే ఉంటూ విశ్రాంతి తీసుకుంటున్న ఆయన మూడు రోజుల క్రితం స్వగ్రామమైన చిట్టమూరు మండలం మొలకలపూడికి వచ్చారు. విషయం తెలుసుకున్న మేరిగ మురళీధర్ మొలకలపూడికి చేరుకుని రవీంద్రారెడ్డిని పరామర్శించారు. ఆరోగ్య సమస్యలపై వివరాలు అడిగి తెలుసుకున్న ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట పార్టీ మండల కన్వీనర్ సన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి,సీనియర్ నాయకులు రాధారెడ్డిలు ఉన్నారు.

## మా భూములను అధికారికంగా ఆయుకట్టులో చేర్చాలి...

### ఎంపీడీవో కార్యాలయం ఎదుట రైతులు ఆందోళన..



**సంగం.మేజర్ న్యూస్.**కావలి కాలువ కింద పండించే రైతుల భూములను అధికారికంగా ఆయకట్టు లో చేర్చాలని కోరుతూ సంగం ఎంపీడీఓ కార్యాలయం వద్ద సోమవారం రైతులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయకట్టు దారులతో సమానంగా తమకు సాగునీరు అందించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరంఎంపీడీఓ కార్యాలయం లో జరుగుతున్న జగనన్న కి చెబుదాం కార్యక్రమంలో తహశీల్దార్ నాగరాజు కి వినతిపత్రం అందజేశారు. తమ సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకుపోవాలని వారు కోరారు. ఎన్నో ఏళ్లుగా ఈ సమస్యపై ఆందోళనలు చేపడుతున్న ఎవరు పట్టించుకోలేదని వారు వాపోయారు .ప్రస్తుత ప్రభుత్వమైన మా సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతుల పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన

**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు మండల విద్యాశాఖ, సమగ్ర శిక్ష లో పని చేస్తున్న ఒప్పంద ఉద్యోగులు తమ నిరసనను వ్యక్తం చేశారు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం సమగ్ర శిక్ష ఉద్యోగుల ను రెగ్యులర్ చేయాలని లేదా కనీసం హెచ్ ఆర్ పాలసీలి ఇచ్చి వేతనాలు పెంచాలని 3 వ రోజు పెన్ డౌన్ చేస్తూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ స్థానిక విద్యాశాఖ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసారు. ప్రభుత్వం తమ డిమాండ్స్ ను పరిష్కరించకపోతే 20 వ తేదీ నుండి నిరవధిక సమ్మెకు వెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ఎంఆర్సి సిబ్బంది, సిఆర్ఎంటి పి టి ఐ ఐఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచంలోనే పెద్దదైన వాణిజ్య భవనం సూరత్ డైమండ్ బోర్స్ కు శ్రీసిటీ-హంటర్ డగ్లస్  ఉత్పత్తులు



ప్రపంచంలోనే పెద్దదైన వాణిజ్య భవనం సూరత్ డైమండ్

బోర్స్ కు శ్రీసిటీ-హంటర్ డగ్లస్  ఉత్పత్తులు

- భారత ప్రధానిచే భవన ప్రారంభం

**తడ మేజర్ న్యూస్ :** ప్రఖ్యాత హంటర్ డగ్లస్ గ్రూప్‌కు చెందిన హంటర్ డగ్లస్ ఇండియా లిమిటెడ్ సంస్థ భారతదేశ నిర్మాణ రంగంపై చెరగని ముద్ర వేసింది. శ్రీసిటీలో దాని అత్యాధునిక పరిశ్రమలో లుక్సలాన్ బ్రాండ్ పేరుతో తయారయ్యే ఉత్పత్తులను, నాణ్యత మరియు ఆవిష్కరణల పట్ల సంస్థ యొక్క నిబద్ధతను ప్రదర్శిస్తూ, ప్రపంచంలోని అతిపెద్ద కార్యాలయ భవనం అయిన సూరత్ డైమండ్ బోర్స్‌కు సరఫరా చేసింది. దీంతోపాటు, సూరత్ విమానాశ్రయంలో కొత్త టెర్మినల్ భవనం యొక్క సుందరీకరణకు అవసరమైన ఉత్పత్తులను కూడా అందించారు. ఈ రెండు ప్రాజెక్టులను భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం నాడు ప్రారంభించారు.సూరత్ డైమండ్ బోర్స్ యొక్క ప్రత్యేక ఆకృతిని రూపొందించడంలో హంటర్ డగ్లస్ కీలక పాత్ర పోషించింది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ కోసం సరఫరా చేయబడిన ఉత్పత్తులలో 150 మి.మీ మాడ్యూల్‌లో 50 %ఇ% 75 అంగుళాల లక్సలోన్ వుడ్ ఫినిషింగ్ రోల్ ఫార్మేట్ మెటల్ బాఫిల్ కూడా ఉన్నాయి. ఈ బాఫిల్స్ ఆక్షణీయంగా ఉండటమే కాకుండా, శబ్ద ప్రశాంతతకు తోడ్పడతాయి. ఈ వినూత్న ఉత్పత్తులు ఇంటీరియర్‌లకు అధునాతనతను జోడించడమే కాకుండా ప్రత్యేకమైన పరిష్కారాలను అందించడంలో సంస్థ యొక్క అంకితభావాన్ని ప్రతిబింబిస్తుంది.సూరత్ విమానాశ్రయం యొక్క కొత్త టెర్మినల్ భవనం కోసం అందించబడిన ముఖ్య ఉత్పత్తులలో లక్సలోన్ 300%జ% లీనియర్ రోల్-ఫార్మ్డ మెటల్ సీలింగ్ ఒకటి. కలపతో చేసినట్లు కనపడే ఈ మెటీరియల్, చెక్క సౌందర్యం, వెచ్చదనాన్ని, మెటల్ యొక్క మన్నికతో మిళితమై ఉంటుంది. సౌందర్యం మరియు స్థితిస్థాపకత ప్రధానంగా విమానాశ్రయ టెర్మినల్ కోసం ఖచ్చితమైన సమతుల్యతను ఈ ఉత్పత్తులు అందిస్తాయి.హంటర్ డగ్లస్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ పి.కె. సుందర మూర్తి మాట్లాడుతూ, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్, ఢిల్లీ, గోవాతో సహా దేశవ్యాప్తంగా ఉన్న ప్రధాన విమానాశ్రయాలను అకర్షణీయంగా రూపొందించటానికి అవసరమైన నిర్మాణ పరిష్కారాలను అందించే నమ్మకమైన మరియు వినూత్న భాగస్వామిగా హంటర్ డగ్లస్ అవతరించిందని అన్నారు. ఇప్పుడు, ఈ రెండు ప్రాజెక్టులు హంటర్ డగ్లస్ యొక్క వినూత్న పనితనానికి సాక్ష్యంగా నిలుస్తాయని ఆయన చెప్పారు. శ్రీ సిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి మాట్లాడుతూ, ఈ రెండు ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లలో అధునాతనతను, ఆకర్షణియతను అద్భుతంగా సమ్మిళితం చేసినందుకు హంటర్ డగ్లస్ బృందానికి అభినందనలు తెలిపారు.

విండో బ్లైండ్‌లు, రోలర్ షేడ్స్, మెటల్ సీలింగ్‌లు, క్లాడింగ్‌లు, సన్‌షేడ్ వంటి వివిధ ఉత్పత్తులను హంటర్ డగ్లస్ తయారు చేస్తుంది. ఆధునిక విమానాశ్రయాల యొక్క విభిన్న అవసరాలను తీర్చడంలో బహుముఖ ప్రజ్ఞ మరియు నిబద్ధతను ఈ ఉత్పత్తులు చాటుతున్నాయి. గ్రౌండ్ సపోర్ట్ సౌకర్యాలను సిద్ధం చేయడంలో భాగస్వాములుగా, హంటర్ డగ్లస్ గతంలో పంజాబ్‌లోని అంబాలా ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో రాఫెల్ ఫైటర్ జెట్ హ్యాంగర్ కోసం లుక్సాలోన్ 300%జ%' లీనియర్ మెటల్ సీలింగ్‌ను సరఫరా చేసి అమర్చారు.

# నారా లోకేష్ పాదయాత్ర ముగింపు సభను విజయవంతం చేద్దాం. మాజీ ఎంపి నెలవల సుబ్రహ్మణ్యం.

### టిడిపి - జనసేన శ్రేణులకు పిలుపు.

**నాయుడుపేట (మేజర్ న్యూస్):** ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా కుప్పం నుంచి విజయనగరం వరకు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం - నవశకం పాదయాత్ర ముగింపు సందర్భంగా విశాఖపట్నం సమీపంలోని యలమంచలి వద్ద ఈ నెల 20వ తేదీ న జరుగనున్న ముగింపు సభను విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ మరియు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలను సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం కోరారు. నాయుడుపేట పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం నాడు జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన ప్రసంగించారు. నారా లోకేష్ ప్రతిష్టా త్మకంగా చేపట్టిన యువగళం ముగింపు సభకు తరలివచ్చే వారికి ఉచిత రైలు సౌకర్యం కల్పించనున్నామని, కనుక సూళ్లూరుపేట నియోజకవర్గంలోని టిడిపి - జనసేన నాయకులు,కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అంగన్వాడీలు గత వారం రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోక పోవడం విచారకరం అన్నారు. తమ ప్రభుత్వం అధికారం



లోకి వచ్చిన వెంటనే అంగన్వాడీల సమస్యలను పరిష్కరిస్తామని నెలవల సుబ్రహ్మణ్యం హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు అవధానం సుధీర్,జిల్లా పార్టీ కార్యదర్శి మొండెం బాబు,కాపులూరు చక్రపాణి,కల్లిపేడు కృష్ణయ్య,బల్లి ముత్యాలయ్య,ఐ టిడిపి గోపాల్ కృష్ణ మొదలగువారు పాల్గొన్నారు.

### ఆదరణ కేంద్రంలో హరిణి జన్మదిన వేడుకలు.

**బోగోలు మేజర్ న్యూస్:**-బోగోలు మండలం ముంగమూరు భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రంలో బోగోలు అగ్రికల్చరల్ వి ఎ ఎ రావూరి హరిణి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదరణకేంద్రంలోని అనాథల మధ్య హరిణి తనకుటుంబసభ్యులతో కలసి కేక్ కట్ చేసి స్వీట్ పంపిణీ చేసి భోజనం అందజేశారు. ఈ సందర్భంగా హరిణి తల్లితండ్రులు రావూరి శ్రీనివాసులు వరలక్ష్మి లు మాట్లాడుతూ గత 7 సం నుండి తన కుమార్తె పుట్టిన రోజు వేడుకలు ఆదరణ కేంద్రంలో నిర్వహిస్తున్నామని అనాథలకు సహాయపడటం మాకు చాలా



సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హరిణి సోదరి దొరసాని ఆదరణ కేంద్రం డైరక్టర్ సింహాద్రి తదితరులుపోల్గొన్నారు.

### ఓటు వినియోగం పై అవగాహన సదస్సు.

**విడవలూరు మేజర్ న్యూస్.**ఓటు హక్కు వినియోగించుకోవడంపై మండల కేంద్రమైన విడవలూరులో సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా డిప్యూటీ తహసిల్దార్ భాను ప్రకాష్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు అలాగే ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. అంతేకాకుండా ఈవీఎం పై పూర్తిస్థాయిలో ఓటర్లకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ అంకయ్య మండల వైసీపీ కన్వీనర్ బెజవాడ గోవర్ధన్ రెడ్డి టిడిపి కన్వీనర్ శ్రీనివాసులు వైసీపీ నాయకులు పాశం శ్రీహరి రెడ్డి పాల్గొన్నారు

### వాకాడు తాసిల్దార్ కార్యాలయం ముట్టడికి పిలుపు

**వాకాడు మేజర్ న్యూస్** వాకాడు మండలంలోని పలు గ్రామాల్లో తుఫాన్ బాధితులకుపరిహారం అందనందుకు నిరసనగా తహసీల్దార్ కార్యాలయం ముట్టడి కి వాకాడు మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు,కల్లూరు సర్పంచ్ దువ్వూరు విజయభాస్కర్ రెడ్డిపిలుపు నిచ్చారు.తుఫాన్ బాధితులకు కనీసం బియ్యం, నిత్యావసర సరుకులు కూడా ఇవ్వలేదన్నారు అధికారి యంత్రాంగం వైఫల్యం చెందిందన్నారు , బాధితులచే ముట్టడి చేయనున్నామన్నారు.. కేవలం అధికారి యంత్రాంగం నిర్లక్ష్య వైఖరి వలన కల్లూరు, వాకాడు, కొండాపురం దుగరాజ పట్నం,కొండూరు, వాళ్లమేడు తదితర పంచాయతీలోని బాధిత ప్రజానీకానికి ప్రభుత్వము నుండి పరిహారం అందలేదని అందుకు నిరసనగా, తాసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించడంతో పాటు, మహాధర్నా చేయబోతున్నట్లు వైకాపా నాయకుడు, సర్పంచుల సంఘం అధ్యక్షుడు, కల్లూరు సర్పంచ్ దువ్వూరు విజయభాస్కర్ రెడ్డి తెలిపారు.బాధితులకు న్యాయం కోసం అందరూ మద్దతు ఇవ్వాలని కోరినట్లు విజయ భాస్కర్ రెడ్డి తెలిపారు.

### విక్షిత్ భారత్ సంకల్ప యాత్ర విజయవంతం చేయండి ఎంపీడీవో పిలుపు.



**బోగోలు మేజర్ న్యూస్:**-బొగోలు ఎంపీడీవో వెంకట సుబ్బారావు సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో బ్యాంకు బ్రాంచ్ మేనేజర్లు ఎల్పిజి గ్యాస్ డీలర్లు పంచాయతీ కార్యదర్శు లతో వికిసుట్ భారత్ సంకల్ప యాత్ర గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని అందరిని కోరినారు అదేవిధంగా ప్రచార రథం వచ్చేటప్పుడు అవసరమైన ఏర్పాటు చేయవలసిందిగా కూడా కోరారు.ప్రతి ఒక్క శాఖ అధికారి ఆ ప్రచార సకటం వచ్చినప్పుడు ఆ శాఖ సంబంధించినటువంటి ప్రగతి నివేదికలతో ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు బ్రాంచ్ మేనేజర్ ఎల్పీజీ డీలర్లు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

### కష్టాలలో ఉన్న వారికి పోలీస్ స్టేషన్ పుట్టిల్లు లాంటిది -ఎస్ఐ అనూష

**సీతారామపురం మేజర్ న్యూస్** కష్టాల్లో ఉన్న ప్రతి కుటుంబ సభ్యులకు పోలీస్ స్టేషన్ పుట్టిల్లు లాంటిదని సీతారామపురం ఎస్ఐ పత్తిపాటి అనూష తెలిపారు. నూతనంగా ఎస్సై పదవి బాధ్యతలు చేపట్టిన అనూష మండల విలేకరులతో మాట్లాడుతూ కష్టం వచ్చినా ప్రతి కుటుంబానికి, రాజకీయాలకు, కులమతాలకు అతీతంగా, ఎంతటి వారినైనా శిక్షించి పేదల పక్షాన పోలీస్ స్టేషన్ ఉంటుందని తెలిపారు. మండలంలో ఎవరికి కష్టం వచ్చినా 24 గంటలు పోలీస్ స్టేషన్ తలుపులు తీసే ఉంటాయని ఫిర్యాదు ఇచ్చిన వెంటనే సమస్య విచారిస్తానని తెలిపారు.మండలంలో శాంతిభద్రతలు పై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. ఈ మండలంలో విరివిగా దొరికే వన సంపద అయినటువంటి ఎర్రచందనం విరివిగా దొరికే ప్రాంతాలలో ప్రత్యేక నిగా ఏర్పాటు చేస్తానని తెలిపారు. ఈ మండలం ప్రకాశం, కడప, నెల్లూరు, సరిహద్దు కావడంతో సరిహద్దు ప్రాంతాలలో ప్రత్యేకంగా సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేసి ట్రాఫిక్ సమస్య లేకుండా చూస్తానని తెలిపారు. మండల సరిహద్దు ప్రాంతాలలో సిద్దేశ్వరం, భైరవకోన, శివాలయాలు ఉన్నాయని ఈ ప్రాంతాలలో కొత్త వ్యక్తుల సంచారం, ఆలయాల్లో నివసిస్తున్న వ్యక్తులపై నిఘా ఏర్పాటు చేస్తానని తెలిపారు.



# అక్రమ మైనింగ్‌తో వందల కోట్ల దోపిడీ జరుగుతుంది....



**అక్రమ మైనింగ్ పూర్తిగా వైసీపీ నాయకుల కనుసన్నల్లోనే జరుగుతుంది...**

**అక్రమ మైనింగ్ పై చర్యలు తీసుకుంటే హర్షిస్తాం...**

**చర్యలు తీసుకోకుంటే డీ డీ వ్యాఖ్యల పై హై కోర్టు ను ఆశ్రయిస్తాం...**

**- అబ్దుల్ అజీజ్, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి**

నెల్లూరు,మేజర్‌న్యూస్: నెల్లూరు జిల్లా సర్వేపల్లి నియోజకవర్గంలో జరుగుతున్న అక్రమ మైనింగ్ కు నిరసనగా జిల్లా టీడీపీ నేతలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందించారు...ఈ సందర్భంగా నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ..సర్వేపల్లి లో జరుగుతున్న అక్రమ మైనింగ్ ను నిరసిస్తూ మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చేస్తున్న నిరసన దీక్ష తెలిసి కూడా అధికారులు నిమ్మకు నీరెత్తనట్లు ఉన్నారని ధ్వజమెత్తారు..జే సీ సమక్షంలో మైనింగ్ డీడీ సర్వేపల్లి లో జరుగుతుండేది అక్రమ మైనింగె నని స్పష్టం చేసినట్లు మీడియా కి తెలిపారు. అక్రమ మైనింగ్ తో వందల కోట్ల దోపిడీ జరుగుతుందని, మైనింగ్ స్థలంలో భారీ పేలుడు పదార్థాలు, 40 కు పైగా జే సీ బీ లు ఉన్నాయని అన్నారు..పూర్తిగా వైసీపీ నాయకుల కన్నుసన్నల్లోనే అక్రమ మైనింగ్ జరుగుతుందని, అధికారులు పోలీసులు పట్టుకోవాల్సిన వాటిని మేము పట్టుకుని చూపించినా అధికారుల లో చలనం లేకపోవడం దుర్మార్గం అని అవేదన వ్యక్తం చేశారు..డీడీ మైనింగ్ వారు రేపటిలోగా చర్యలు తీసుకుంటామని తెలిపారని చర్యలు తీసుకోకపోతే పోరాటం ఆగదని తెలిపారు.ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ...సహజ సంపదలను వైసీపీ నేతలు స్మగ్లింగ్ చేస్తూ, వందల కోట్ల ప్రజా ధనాన్ని కొల్లకొడుతున్నారని విమర్శించారు...సర్వేపల్లి నియోజవర్గం లో క్వారీ ఓనర్ ను సైతం బెదిరించి బరితెగించి అక్రమ మైనింగ్ చేస్తుంటే అధికారుల లో చలనం లేదని అన్నారు..సోమిరెడ్డి నిరసనకు మద్దతుగా అబ్దుల్ అజీజ్ నేతృత్వంలో జాయింట్ కలెక్టర్ ను కలిశామని, జాయింట్ కలెక్టర్ సమక్షంలో అబ్దుల్ అజీజ్ ప్రశ్నలకు సమాధానం గా అది అక్రమ మైనింగే నని మైనింగ్ డీ డీ తెలిపారని అన్నారు.మైనింగ్ డీ డీ చర్యలు తీసుకుంటామని తెలిపారని, చర్యలు తీసుకుంటే హర్షిస్తామని, చర్యలు తీసుకోకుంటే డీ డీ అక్రమ మైనింగే నని చెప్పిన వీడియోల తో హై కోర్టు ను ఆశ్రయిస్తామని, జిల్లా స్థాయిలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారుకోవూరు నియోజకవర్గ ఇంఛార్జి పోలంరెడ్డి దినేష్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మాజీ శాసనసభ్యులు కంభం విజయరామిరెడ్డి, టీడీపీ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శులు రాజా నాయుడు, జెన్నీ రమణయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ తాళ్ళపాక అనురాధ, చెముకుల కృష్ణ చైతన్య, భూలక్ష్మి, అమ్ములా, దర్శి హరి కృష్ణ, సుబ్రహ్మణ్యం, వెంకట శేషు తదితరులు పాల్గొన్నారు..

# ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి చంద్రబాబు పాలన అవసరం.

**బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో నెలవల.**

నాయుడుపేట (మేజర్ న్యూస్):గత నాలుగున్నర సంవత్సరములుగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి సాగిస్తున్న అరాచక పాలనతో వెనకబడిపోయిన ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి నారా చంద్రబాబు నాయుడు పరిపాలన అత్యవసరమని, కనుక రాబోవు ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని మాజీ ఎంపీ, సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం కోరారు. నాయుడుపేట మండలం కాపులూరు పంచాయతీ దరఖాస్తు కండ్రిగ గ్రామంలో సోమవారం నాడు నాయుడుపేట మండల రూరల్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కామిరెడ్డి అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు హామీల గురించి, వాటి ప్రయోజనాలను గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో నెలవల సుబ్రహ్మణ్యం తో పాటు కామిరెడ్డి అశోక్ రెడ్డి, దార్ల రాజేంద్ర చెంచయ్య, అప్పాడిసుబ్బారాయుడు, చక్రపాణి



కృష్ణయ్య రామచంద్రారెడ్డి జనార్ధన్ రెడ్డి ఏసుదాసు గోను బాబు వాకిరి వెంకటేశ్వర్లు, గోను పోలయ్య, యామాల మస్తానయ్య, కాపులూరు నవీన్, కల్లూరు శ్రీనివాసులు మొదలగువారు పాల్గొన్నారు.

# అసత్యపు ఆరోపణలు తగదు : స్థానిక రైతులు



నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్)తమ కార్పొరేటర్ పై అసత్యపారోపణలు చేస్తున్నారని గుడిపల్లి పాడుకు చెందిన రైతులు పేర్కొన్నారు నెల్లూరు రూరల్ నియోజకవర్గం గుడిపల్లిపాడు నేతాజీ నగర్ వద్ద సోమవారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ జేఏసీ పేరుతో అవాస్తవాలను ప్రచారం చేయడం తగదన్నారు. స్థానిక కార్పొరేటర్ పైన ఈర్ష తోనే ఈ ఆరోపణలు చేశారని ఆరోపించారు. రైతులు ఎవరు కూడా పోరంబోకు స్థలాన్ని ఆక్రమించలేదన్నారు. 2041 సర్వే నంబర్ లో గతంలో 53 సెంట్లు స్మశాన వాటిక గా గతంలో ఉండేదని, దానిని ఈ సర్వే నెంబర్ పక్కనే ఉన్న లక్ష్మీనారాయణ రెడ్డి అని ఆయన తన పొలంలో కలిపి వేసుకున్నాడని ఆరోపించారు దీనిపై కార్పొరేటర్ రామ్మోహన్ జిల్లా కలెక్టర్ కూడా ఫిర్యాదు చేశారన్నారు దీనిపై సమగ్రంగా విచారణ జరపాలని కోరారు.. నిజ నిజాలు తెలుసుకోకుండా రైతులను ఇబ్బంది పెట్టే విధంగా వ్యవహరించవద్దని సూచించారు

# స్పందనకు 90 ఫిర్యాదుల స్వీకరణ -అడిషనల్ ఎస్పీ.



నెల్లూరు క్రైమ్ మేజర్ న్యూస్:జిల్లా పోలీసు కార్యాలయం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక "స్పందన" కార్యక్రమం ను అడిషనల్ ఎస్పీ హిమవతి నిర్వహించారు.90 ఫిర్యాదులు స్వీకరణ, జరిగిందని తెలిపారు. సుదూర ప్రాంతాల ఫిర్యాదుదారులు ఇబ్బంది పడకుండా అందరికీ భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ హిమవతి మాట్లాడుతూపెండింగ్ కేసులలో త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేసి, చార్జ్ షీట్ ఫైల్ చేయాలి. నిందితులకు కఠిన శిక్షలు పడాలి. బాధితులకు న్యాయం చేయాలి అని పేర్కొన్నారు.అధిక కట్నం కోసం అత్తింటి వారి వేధింపులు, భార్యాభర్తలు క్షణికావేశాలకి, మనస్పర్ధలు, చెడు వ్యసనాలకు లోనై కుటుంబ తగాదాలు వంటి సున్నితమైన అంశాల పట్ల ఫిర్యాదులను నిశితంగా పరిశీలించి, పిల్లల భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకొని పలు మార్లు కౌన్సెలింగ్ నిర్వహించి, కుటుంబాన్ని చక్కదిద్ది, సంతోషంగా ఉండేలా దోహదపడాలని, చివరి ప్రయత్నంగా చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించినారు. ఆరోగ్య శాఖలో స్టాఫ్ నర్స్, పోస్టల్ శాఖలో ఉద్యోగాలు ఇప్పిస్తానని డబ్బులు వసూలు చేసే వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచన చేశారు.మిస్సింగ్ కేసులలో అలసత్వం లేకుండా అన్ని కోణాలలో లోతైన దర్యాప్తు చేసి, వారి ఆచూకీ కనుగొని తల్లిదండ్రులకు అప్పగించాలన్నారు. భూ సంబంధిత సమస్యలలో, ప్రత్యేకించి ఇతర విభాగాలతో ముడిపడిన అంశాలలో సంబంధిత శాఖలతో ధృవీకరణ పొంది చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.

స్పందనలో ఉద్యోగాలు, భర్త/అత్తారింటి వేధింపులు, భూ, ఆస్థి వివాదాలు, కుటుంబ కలహాలు, వృద్ధ తల్లిదండ్రులు వేధింపులు, నమోదైన కేసులలో పురోగతి, ఇతర వివాదాలు , సమస్యల ఫిర్యాదులు స్వీకరణ జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (క్రైమ్స్), ఎస్సీ/ఎస్టీ సెల్-2 డీఎస్పీ ఏ అర్, డీఎస్పీ, వెల్ఫేర్ అర్ ఐ, కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా దుగ్గి శెట్టి జన్మదిన వేడుకలు



నెల్లూరు మేజర్ న్యూస్:నెల్లూరు నగరంలో జనసేన నెల్లూరు నగర అధ్యక్షుడు దుగ్గి శెట్టి సుజయ్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం ఆయన పుట్టిన రోజు సందర్భంగా నగరంలోని జనసేన జిల్లా కార్యాలయంలో జన సైనికులు ఏర్పాటు చేసిన భారీ కేక్ ను ఆయన కట్ చేశారు. తప్పెట్లు , బాణసంచా కాల్చి ఆయనకు ఘనంగా స్వాగత ఏర్పాట్లు చేశారు . జన సేన జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మను క్రాంత్ రెడ్డి , రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కొట్టే వెంకటేశ్వర్లు , జిల్లా కార్యదర్శి షేక్ ఆలియా , రాష్ట్ర నాయకులు సుందర రామి రెడ్డి , నగర ప్రధాన కార్యదర్శులు కాంతర్ , కరీం నగర కార్యదర్శులు నగర నాయకులు , జనసైనికులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు . కాగా , తనకి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికీ ఆయన ధన్యవాదములు తెలిపారు. మను క్రాంత్ రెడ్డి .. సుజయ్ బాబు చేత భారీ కేక్ ను కట్ చేయించి తినిపించారు. అనంతరం పలు చోట్ల అన్నదాన కార్యక్రమాలు , ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు పండ్లు, బిస్కెట్స్ పంపిణీ , అభాగ్యులకు చీరలు పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించారు